ఇంజినీరింగ్ కళాశాలలపై ఫిర్యాదు

సుల్తాన్‌బజార్, మే 30 : రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలల అడ్డగోలు దందాను కట్టడి చేయాలని, బీ కేటగిరి సీట్లు అమ్ముకుంటున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పలీఉల్లాఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మాసబ్‌ట్యాంక్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రిని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సెలింగ్ కంటే ముందే రూ.15 లక్షల నుంచి 25 లక్షల వరకు సీట్లు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సత్యప్రసాద్, శ్రీమాన్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు షేక్ మహమూద్, మాజీద్, అనిల్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

నిఫ్ట్‌లో గ్రాడ్యుయేషన్ షో

మాదాపూర్, మే 30: విద్యార్థులు స్వయంగా తయారు చేసిన హ్యాండ్‌మేడ్ ఉత్పత్తులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మాదాపూర్‌లోని నిఫ్ట్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ) లో 2020-24కు చెందిన బ్యాచ్‌ను పూర్తి చేసుకున్న విద్యార్థులతో గ్యాడ్యుయేషన్ షో – 2024 కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఏఎస్ అధికారి కొలవెంటి సునీత, నిఫ్ట్ అధ్యాపక బృందంతో కలిసి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు తమ సృజనాత్మకత, నైపుణ్యంతో వేసిన కళాఖండాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. విద్యార్థుల ఆలోచన ఉన్నతంగా ఉండాలని, ఇందులో విద్యార్థులు పలు కళాఖండాలను ప్రదర్శించారు. అవి పలువురు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా విద్యార్థులు 218 మంది పాల్గొని సృజనాత్మకతను ప్రదర్శించారు.

భారత ఫార్మాలో గణనీయమైన వృద్ధి

ఫార్మెక్సిల్ డైరెక్టర్ జనరల్ రవి ఉదయ్ భాస్కర్

హైటెక్స్‌లో ఫార్మాలిటికా - 2024 ఎక్స్‌పో ప్రారంభం

మాదాపూర్, మే 30: కొవిడ్ తరువాత భారతీయ ఫార్మాస్యూటికల్ పరిశ్రమ గణనీయమైన తోడ్పాటును అందించిందని ఫార్మాస్యూటికల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఫార్మెక్సిల్) డైరెక్టర్ జనరల్ రవి ఉదయ భాస్కర్ అన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఫార్మాలిటికా – 2024 ఎక్స్‌పోకు ముఖ్య అతిథిగా ఫార్మాస్యూటికల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఫార్మెక్సిల్) డైరెక్టర్ జనరల్ రవి ఉదయ భాస్కర్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొవిడ్ మహమ్మారి తరువాత ఫార్మాస్యూటికల్ పరిశ్రమ గణనీయమైన తోడ్పాటును అందిస్తుందన్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో యూఎస్‌డీ 27.8 బిలియన్ల విలువైన ఔషధాలను ఎగుమతి చేసినట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికి 9.6 శాతం వృద్ధి రేటును సాధించామని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో 31 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. ఎగుమతుల్లో 50 శాతం అధిక నియంత్రణ కలిగిన మార్కెట్‌లకు వెళ్తున్నాయన్నారు. అనంతరం, భారత్, టర్కీ మధ్య ఫార్మా కాన్సుల్ జనరల్ ఓర్హాన్ యల్మాన్ ఓకాన్ మార్కెట్ మాట్లాడుతూ, భారతదేశానికి ఫార్మా రాజధానిగా హైదరాబాద్ మారుతోందన్నారు. భారత దేశం, టర్కీ రెండు ఈ రంగంలో ఎదుగుతున్నట్లు చెప్పారు. ఇన్‌ఫార్మా మార్కెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ, భారతదేశం యొక్క బల్క్ డ్రగ్ ఉత్పత్తికి కేంద్రంగా హైదరాబాద్ వెలుగొందుతుందన్నారు. అభివృద్ధి చెందుతున్న పోకడలు, సవాళ్ళు వాటాదారులకు కీలకమైన వేదికగా ఫార్మాలిటీకా వృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపల్ సైంటిఫిక్ ఆఫీసర్, ఇండియన్ ఫార్మాకోపోయియా కమిషనర్ గౌరవ్ ప్రతాప్ సింగ్, ప్రపంచ ప్యాకేజింగ్ ఆర్గనైజేషన్, బోర్డు సభ్యుడు ఏవీపీఎస్ చక్రవర్తి, బీడీఎంఏ (బల్క్ డ్రగ్ మ్యాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్) జాతీయ అధ్యక్షుడు ఆర్‌కే అగర్వాల్, సౌత్ ఏషియా వెయోలియా వాటర్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్ బిజినెస్ లీడర్ గోపాల్, ఇన్ఫార్మా మార్కెట్స్ సీనియర్ గ్రూప్ డైరెక్టర్ రాహూల్ దేశ్ పాండే, ఇన్ఫార్మా మార్కెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్‌లు పాల్గొన్నారు. కాగా, 80కి పైగా ఫార్మా కంపెనీలకు చెందిన స్టాల్స్‌లో వారి ఉత్పత్తులు, ఔషధాలను ఇక్కడ అందుబాటులో ఉంచారు.

హైటెక్స్‌లో ఫార్మాలిటికా – 2024 ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న ఫార్మాస్యూటికల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ రవి ఉదయ భాస్కర్, తదితరులు

ఎల్బీనగర్ వాసి బ్రెయిన్ డెడ్

అవగాహనతో మరో నలుగురికి అవయవ దానం

జెట్టి గజానంద్ (ఫైల్)

మన్సూరాబాద్, మే 30: బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి తాను మరణిస్తూ మరో నలుగురికి ప్రాణం పోశారు. ఎల్బీనగర్, జీజే నగర్‌కు చెందిన జెట్టి గజానంద్ (50) వృత్తి రీత్యా పోస్టల్ శాఖలో పోస్ట్‌మ్యాన్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 21న ఉదయం 11 గంటల సమయంలో అకస్మాత్తుగా ఇంట్లో పడిపోయి అపస్మారకస్థితికి చేరుకున్నాడు. అతడిని చికిత్స నిమిత్తం ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానకు తరలించారు. ఎనిమిది రోజుల పాటు చికిత్స అందించినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకపోయింది. ఈ నెల 29న ఉదయం 7:15 గంటల సమయంలో జెట్టి గజానంద్‌కు బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు గుర్తించారు. విషయాన్ని తెలుసుకున్న జీవన్ దాన్ సంస్థ ప్రతినిధులు గజానంద్ కుటుంబ సభ్యులను కలుసుకుని అవయవదానంపై అవగాహన కల్పించారు. బ్రెయిన్ డెడ్ అయిన అతడి అవయవాలను దానం చేసినట్లయితే మరి కొందరికి జీవితాలను ప్రసాదించవచ్చని జీవన్ దాన్ సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. పుట్టెడు దుఃఖంలో ఉండి సైతం వారు మరి కొందరికి ప్రాణం పోసేందుకు ముందుకు వచ్చారు. జెట్టి గజానంద్‌కు చెందిన కిడ్నీ, లివర్, ఊపిరితిత్తులు, రెండు కార్నియాలను వారు దానం చేశారు.

ఐఎన్‌ఐసీఈటీలో ఉస్మానియా

వైద్యవిద్యార్థికి ఆలిండియా ర్యాంక్

సిటీబ్యూరో, మే 30 (నమస్తే తెలంగాణ) : ఉస్మానియా వైద్య కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న వైద్యవిద్యార్థిని ఎయిమ్స్ నిర్వహించిన 'ఇనిస్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ కంబైన్డ్ ఎంట్రెన్స్ టెస్ట్'(ఐఎన్‌ఐసీఈటీ)లో ఆల్ ఇండియా 17వ ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. ఆరు సంవత్సరాల పీజీ కోర్సుల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో సదరు విద్యార్థిని 99.9శాతం మార్కులు సాధించి, దేశవ్యాప్తంగా టాప్ 100లో 17వ ర్యాంక్ దక్కించుకున్న ఏకైక తెలంగాణ విద్యార్థినిగా నిలిచింది. హైదరాబాద్ నగరానికి చెందిన డా.షబ్బీర్, డా.జైనబ్ దంపతుల కుమార్తె అయిన సదరు విద్యార్థిని 2018లో జరిగిన నీట్‌లో సైతం 34వ ర్యాంక్ సాధించి, ఉస్మానియా మెడికల్ కళాశాలలో అడ్మిషన్ దక్కించుకుంది.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

కొండాపూర్, మే 30: శేరి లింగంపల్లి మండల పరిధిలోని దీప్తిశ్రీ నగర్ సర్వే నం. 101లోని హెచ్‌ఎండీఏ (ప్రభుత్వ) భూములలో వెలసిన అక్రమ నిర్మాణాలను గురువారం హెచ్‌ఎండీఏ అధికారులు పోలీసుల సహకారంతో కూల్చివేశారు. ప్రైవేట్ భూముల సర్వే నెంబర్లతో ప్రభుత్వ భూములకు బై నెంబర్లతో డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. తప్పుడు పత్రాలను చూపుతూ నిర్మాణాలకు అనుమతులు పొందుతూ యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్న విషయాన్ని తెలుసుకున్న హెచ్‌ఎండీఏ అధికారులు సర్వే నం.101లోని 15 నిర్మాణాలను కూల్చివేశారు. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలకు పాల్పడుతూ, నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని సంబంధిత శాఖల అధికారులు హెచ్చరించారు. కూల్చివేతల్లో హెచ్‌ఎండీఏ అధికారులు, ఎస్టేట్ అధికారి, పోలీసులు పాల్గొన్నారు.

దీప్తిశ్రీనగర్ 101 సర్వే నం.లో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న హెచ్‌ఎండీఏ సిబ్బంది

స్థానిక సంస్థల రిజర్వేషన్లను వర్గీకరించాలి



ప్రభుత్వ సలహాదారు వేము నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న వృత్తి సంఘాల ప్రతినిధులు

కవాడిగూడ, మే 30 : వెనకబడిన తరగతుల స్థానిక సంస్థల రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరణ చేయాలని కోరుతూ వివిధ వృత్తి సంఘాల రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేము నరేందర్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ వృత్తి సంఘాల సమస్యలపై సానుకూలంగా స్పందించిన వేము నరేందర్ రెడ్డి స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ న్యాయమైనదని, ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఏ కులాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ ఎం.బాగయ్య, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జొర్రిగల శ్రీనివాస్, ప్రదేశ్ గంగ పుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడప శ్రీహరి, యూత్ ప్రెసిడెంట్ అంబటి మల్లయ్య, సుధాకర్ గంగపుత్ర, దీటి సత్యనారాయణ గంగపుత్ర, పాక ఎలామ్, వడ్డెర వృత్తిదారులు సంఘం ప్రధాన కార్యదర్శి వల్లపు విగ్నేశ్, తెలంగాణ నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ నాగరాజు, తెలంగాణ వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

వీసీల ఎంపికలో మంత్రి పొంగులేటి జోక్యం తగదు

జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 30 : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ ఉప కులపతి(వైస్ చాన్స్‌లర్) ఎంపిక ప్రక్రియలో రాజకీయ పార్టీల నేతల జోక్యం తగదని వర్సిటీ విద్యార్థి సంఘాల నేతలు ఆందోళన చేశారు. గురువారం వర్సిటీలో నిరసన తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్‌లకు ఫోస్ట్‌కార్డుల ద్వారా వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్సిటీ వైస్ చాన్స్‌లర్‌గా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మిత్రుడు ఎస్వీ కోటిరెడ్డిని నియమించడం తగదని, విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేటు విశ్వవిద్యాలయంలో పనిచేసే వ్యక్తులను కాకుండా ప్రభుత్వ వర్సిటీలో పనిచేసే ప్రొఫెసర్లకు అవకాశం కల్పించాలని కోరారు. మంత్రి పొంగులేటి తమ పరిచయాలను విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఉపయోగించుకోవాలని కోరారు. వీసీ ఎంపిక ప్రక్రియలో మంత్రి జోక్యం చేసుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నేతలు రాహుల్ నాయక్, జవ్వాడి దిలీప్, సాయిచరణ్, రాకేశ్, చంద్రశేఖర్, సిద్ధార్థ, సృజమ్, బ్రహ్మం, వంశీకృష్ణ, విశ్వ తేజ, అనీశ్, శివకృష్ణ, వర్షిత్, నితిన్ తదితరులు ఉన్నారు.

జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో జరిగిన సదస్సులో రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ వెంకటనర్సింహారెడ్డి, తదితరులు

కృత్రిమ మేధస్సుతో నూతన ఆవిష్కరణలు

రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, మే 30 : జీవశాస్త్ర పరిశోధనలలో కృత్రియ మేధస్సును ఉపయోగించి నూతన ఆవిష్కరణలు చేపట్టాలని వర్సిటీ రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం వర్సిటీ బయోటెక్నాలజీ విభాగంలో జీవశాస్త్ర పరిశోధనల్లో కృత్రిమ మేధస్సు అన్న అంశంపై ఒక రోజు జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా వర్సిటీ రెక్టార్ విజయ్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్ రావు, వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట నర్సింహారెడ్డి, వర్సిటీ బిక్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, వత్తలు జంపాల వెంకటేశ్వర్లు, పెరుగు శ్యామ్, కరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు ఈ మేధాతో నూతన ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ప్రొఫెసర్ వెంకటరామి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్లు వెంకటేశ్వర్ రెడ్డి, సైదానాయక్, ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాలను మున్సిపాలిటీలో కలుపొద్దు

ఓఆర్ఆర్ లోపలున్న గ్రామాలపై ప్రభుత్వం కుట్ర

విలీన ప్రక్రియను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్

కీసరలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నేతలు

కీసర, మే 30 : కీసర మండలంలోని ఓఆర్ఆర్ లోపల ఉన్న గ్రామాలను మున్సిపాలిటీలో కలిపే ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఈ ఆలోచనను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బోడ శ్రీనివాస్‌రావు, మండల అధ్యక్షుడు దేశం మల్లేశ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కోల బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. కీసర మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గత డిసెంబర్ నెలలో ప్రజావాణిలో ఓఆర్ఆర్ లోపలి గ్రామాలను మున్సిపాలిటీలో కలుపాలని ఓ వ్యక్తి చేసిన దరఖాస్తుపై జిల్లా యంత్రాంగం ఆగమేఘాల మీద చర్యలు ప్రారంభించి కుట్ర పూరిత చర్యలు చేస్తున్నారని అన్నారు. ఓఆర్ఆర్ లోపల ఉన్న చీర్యాల్, గోధుమకుంట, కరింగూడ, తిమ్మాయిపల్లి, నర్సంపల్లి గ్రామాలు తక్కువ జనాభా ఉండగా.., వందలాది ఎకరాలు వ్యవసాయ భూములు ఉన్నాయని ఈ గ్రామాలను మున్సిపాలిటీలో కలిపి అధిక టాక్స్ వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే విలీనం ఆలోచనను వెనక్కి తీసుకోకుంటే బీజేపీ తరపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు వంగటి బాపురెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి దొబ్బల శ్రీశైలం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణపై రెవెన్యూ పంజా

కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం

రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి కబ్జాకు యత్నం

తొమ్మిదెకరాల 36 గుంటల భూమిపై కాంగ్రెస్ నేత పట్టా

కలెక్టర్ శశాంక చొరవతో ప్రభుత్వ భూమి స్వాధీనం

బండ్లగూడ, మే 30: భూ ఆక్రమణదారులపై రెవెన్యూ అధికారుల పంజా విసిరారు. కోటాను కోట్ల రూపాయల విలువైన సర్కారు భూమిని కబ్జాదారుల చెర నుంచి గండిపేట రెవెన్యూ అధికారులు కాపాడారు. స్థానికంగా ఓ కాంగ్రెస్ నేత అడ్డగోలు భూకబ్జాల నిర్వాకంతో గండిపేటలో తొమ్మిది ఎకరాల 36 గుంటల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు రక్షించగలిగారు. కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్వాన్ నియోజకవర్గం నాయకుడు గండిపేట మండలం పరిధిలోని ప్రభుత్వం భూమిపై కన్ను వేసి, గత కొంత కాలంగా దానిని కబ్జా చేయాలని కుట్ర పన్నాడు. ఇందులో భాగంగా గండిపేట మండలం పరిధి గంధంగూడ సర్వే నం. 51లో తొమ్మిదెకరాల 36 గుంటల ప్రభుత్వ స్థలం ఉండగా, ఆ నాయకుడు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై వారి అండదండలతో రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి పట్టా చేయించుకున్నాడు. ఆ స్థలంలో రేకుల షెడ్లను నిర్మించి అమ్మకాలు చేసేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు ప్రారంభించారు. కాగా, ఈ స్థల విషయంపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకకు అనేక ఫిర్యాదులు అందడంతో ఆయన క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి రికార్డులను పరిశీలించారు. ఆ స్థలం ప్రభుత్వ భూమి అని తేలడంతో ఆయన పట్టాను రద్దు చేసి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు విక్రంరెడ్డి, సురేష్‌లు రంగంలోకి దిగి పోలీసుల బందోబస్తు మధ్య బుధవారం తెల్లవారు జామున ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేసిన షెడ్లలను తొలగించి అక్కడ ప్రభుత్వ స్థలం అని బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ నాయకుని వివరణ కోరగా ఆయన స్పందించలేదు.

ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని బోర్డును ఏర్పాటు చేసిన దృశ్యం

ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేయండి

8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ షురూ

కౌంటింగ్‌లో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలి

రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అధికారులతో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో, మే 30 (నమస్తే తెలంగాణ) : జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియ పకడ్బంధీగా జరిగేల అన్నీ ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొత్తం వీడియో రికార్డ్ జరుగుతుందని తెలిపారు. కలెక్టరేట్‌లో గురువారం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 సెగ్మెంట్‌లలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు 7 టేబుల్స్ ఏర్పాటు చేసి ఓట్ల లెక్కింపును ఖచ్చితత్వంతో వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఈవీఎం ఓట్ల లెక్కింపు కంటే ముందే పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. స్ట్రాంగ్ రూం నుంచి పోస్టల్ బ్యాలెట్‌లను ఉదయం 6 గంటలకు తీసుకువచ్చి ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ కవర్ ఓపెన్ చేసి డిక్లరేషన్, వ్యాలీడ్, ఇన్ వ్యాలీడ్ ఓట్లను వేరు చేసి జాగ్రత్తగా ధృవీకరించుకొని బండల్స్ చేసి లెక్కింపునకు సిద్ధం చేయాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఎక్కడా కూడా పొరపాట్లు లేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని వివరించారు. కౌంటింగ్‌లో ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ వెంకటాచారి, ఈడీఎం రజిత, తదితరులు పాల్గొన్నారు.

పార్కు స్థలంపై పట్టా జారీ

- అధికారుల తప్పిదంతో ప్రైవేటు వ్యక్తులకు ఆశ
- 1979లో వెంచర్ 2018లో పట్టాగా మార్పు
- ఆకాశాన్నంటిన భూముల ధరలు.. దుర్మార్గాలకు తెర లేపుతున్న ఆక్రమణదారులు
- కోట్ల విలువ చేసే మున్సిపల్ పార్కు స్థలం కబ్జా

ఈ స్థలం మున్సిపాలిటీదే..: కమిషనర్ వేమన రెడ్డి

పోచారం మున్సిపాలిటీలో వివాదంగా మారిన పార్కు స్థలం ఎప్పటికైనా మున్సిపాలిటీకే చెందుతుందని కమిషనర్ వి.వేమన రెడ్డి అన్నారు. కొంత మంది కావాలని ఈ స్థలంపై రాద్ధాంతం చేస్తున్నారని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ స్థలం విషయంలో మున్సిపాలిటీ కూడా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తుందని, వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని కమిషనర్ స్పష్టం చేశారు.

ఘట్‌కేసర్, మే 30: ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తుల స్థలాల్లో రోజు రోజుకు కబ్జాలు చేయడం, అడ్డగోలుగా ఆక్రమించడం లాంటి దురాక్రమణ చర్యలు అధికమవుతున్నాయి. దిన దినం భూమికి రేటు అమితంగా పెరగడంతో ఆశావాదులు దుర్మార్గాలకు తెర లేపుతున్నారు. దాదాపు 45 ఏండ్ల క్రితమే ఈ స్థలాన్ని వెంచర్(లే అవుట్)గా చేయడంతో పలువురు ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేశారు. గతంలో వేలల్లో ఉన్న ఈ స్థలం నేడు కోట్ల రూపాయలు పలుకుతుంది. అయితే, అధికారులు చేసిన తప్పిదంతో అప్పట్లో చేసిన వెంచర్ స్థలానికి తిరిగి పట్టా పాసు పుస్తకాలు జారీ అయ్యాయి. దీంతో ముందుకు వచ్చిన కొందరు వ్యక్తులు ఆ లే అవుట్‌లోని దాదాపు రూ.50 కోట్ల విలువ చేసే ఆ స్థలాన్ని కబ్జా చేశారు. మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ రెవెన్యూ పరిధిలోని సర్వే నం: 137, 138లలో 1979 సంవత్సరంలో శ్రీవెంకటేశ్వర హౌసింగ్ కాలనీ పేరుతో ఏరాటు చేసిన వెంచర్‌లో 29.34 ఎకరాల్లో 417 ప్లాట్లు చేశారు. ఈ వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానుల భవిష్త్ అవసరాల కోసం ఎనిమిది వేల చదరపు గజాల స్థలాన్ని పార్కు స్థలంగా కేటాయించారు. 2018లో జరిగిన భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా, ఈ స్థలానికి రెవెన్యూ అధికారులు పట్టాదారు పుస్తకాలను జారీ చేశారు. దీంతో గతంలోనే అమ్మేసిన ఈ ప్లాట్లకు తిరిగి యజమానులు పుట్టుకొచ్చారు. అధికారులు జారీ చేసిన కొత్త పట్టాదారు పుస్తకాలతో లే అవుట్‌లోని ఎనిమిది వేల చదరపు గజాల స్థలాన్ని కబ్జా చేశారు. 2020 వరకు ఈ స్థలం ఖాళీగా ఉండటంతో కొత్తగా ఏర్పడిన పోచారం మున్సిపాలిటీ అధికారులు మున్సిపాలిటీ ప్రజల అవసరాల కోసం చెత్తను నిల్వ చేసే ప్రాంతంగా గుర్తించి స్థలం చుట్టూ మున్సిపాలిటీ అధికారులు ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారుల నుంచి పట్టాదారు పుస్తకాలను పొందిన యజమానులు ఈ స్థలాన్ని ఇతరులకు విక్రయించారు. ఈ స్థలాన్ని కొనుగోలు చేసిన కొత్త యజమానులు ఈ స్థలం మాది, మా స్థలం నుంచి చెత్తను తొలగించాలంటూ మున్సిపాలిటీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన మున్సిపాలిటీ అధికారులు వెంచర్‌లో పార్కు స్థలంగా కేటాయించిన ఈ స్థలం ప్రస్తుతం, మున్సిపాలిటీకి చెందుతుందని స్పష్టం చేశారు. దీంతో ఈ స్థలాన్ని కొనుగోలు చేసిన యజమానులు కోర్టును ఆశ్రయించారు. ఈ స్థలం నుంచి చెత్తను తొలగించాలని మున్సిపాలిటీకి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇదే అదునుగా భావించిన ఆ యజమానులు, మున్సిపాలిటీ అధికారులు ఈ స్థలం చుట్టూ డబ్బులు ఖర్చుచేసి ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను తొలగించి ఈ స్థలం మాదే! అంటూ బోర్డును పాతారు. మున్సిపాలిటీ అధికారులు మరోసారి స్పందించి మున్సిపాలిటీకి చెందిన పార్కు స్థలంపై జారీ చేసిన పట్టా పుస్తకాలను రద్దు చేయాలని, అప్పట్లోనే (2020) జిల్లా కలెక్టర్, కీసర ఆర్డీవో, ఘట్‌కేసర్